www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

సోమవారం 22 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :26 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 23 నుంచి ట్రూ కలర్స్ ఐపీఓ.. షేర్ల ధరలు ఎంతంటే..

**ముంబై:** డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్ల దిగుమతి, పంపిణీదారు ట్రూ కలర్స్ కంపెనీ ఐపీఓకి సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.128 కోట్లు సమీకరించనుంది. ఇందుకు ధరల శ్రేణి రూ.181%-%191గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మంగళవారం (సెప్టెంబర్ 23న) ప్రారంభమై... గురువారం ముగిస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు సెప్టెంబర్ 22నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. సమీకరించిన నిధుల్లో మూలధన అవసరాలకు రూ.48.90 కోట్లు, రుణ చెల్లింపులకు రూ.40.40 కోట్లు మిగిలిన ధనాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుకింగ్ రన్నింగ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి.

# వన్ నేషన్-వన్ ట్యాక్స్

**జీఎస్టీ సంస్కరణలు 'నాగరిక దేవో భవ'ను ప్రతిబింబిస్తాయి**

**జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు**

**జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం**



- ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి
- "పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ
- పేద, మధ్య తరగతి ప్రజలకు ఇది వారికి డబుల్ బొనాంజా.
- ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం
- జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి

“ *నవరాత్రి వేడుకల ప్రారంభానికి ముందు ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. సోమవారం నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్న నేపథ్యంలో అనేక అంశాలపై స్పందించారు. జీఎస్టీ సంస్కరణలను ఓ వేడుకగా అభివర్ణించారు. ప్రధాని మోదీ స్వదేశీని స్వీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. స్వావలంభన మంత్రంతో ముందుకు సాగాలన్నారు. దేశ ప్రజలకు ఏది అవసరమో.. మనం దేశీయంగా ఏం తయారు చేయగలమో దాన్ని దేశీయంగానే తయారు చేయాలని పిలుపునిచ్చారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు, నియమాలు, నిబంధనలు, విధానాల సరళీకరణతో మన ఎంఎస్ఎంఈలు, మన చిన్నతరహా, కుటీర పరిశ్రమలు ఎంతో ప్రయోజనం పొందుతాయని ఆయన అన్నారు. అమ్మకాలు సైతం పెరుగుతాయన్నారు. వాటిపై తక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దీని అర్థం అవి సైతం రెట్టింపు ప్రయోజనం పొందుతాయని.. ఈ రోజు అందరి నుంచి నాకు అధిక అంచనాలున్నాయన్నారు.*



## మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు

- 'మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది'
- టాలెంట్ పరంగా చూస్తే మనవాళ్లు మేటి
- దాన్ని చూసే అమెరికా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును అమాంతం పెంచేసిందంటూ నవ్వుతూ సెటైర్లు
- పలు దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ఎదురుచూస్తున్నాయి
- భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచకోవడానికి చాలా దేశాలు ముందు వరుసలో ఉన్నాయి
- కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

# భారీ వర్షం

- రోడ్లు జలమయం, రాకపోకలకు తీవ్ర అంతరాయం
- రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- తుక్కుగూడ, మహేశ్వరం, శ్రీనగర్, ఆర్సీఐ కాలనీలో వర్షం
- నల్గొండలో బతుకమ్మ వేడుకలకు ఆటంకం కలిగించిన వర్షం
- రానున్న 3 రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు
- 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు



హైదరాబాద్

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, నాగోల్, మన్సూరాబాద్, రామోజీ ఫిల్మ్‌సిటీ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్-విజయవాడ నేషనల్? హైవేపై పలు చోట్ల - మిగతా3లో

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు



- 50 లక్షల ప్రయాణికులకు చేరిక
- వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లింది
- ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు

# అంబరాన్నంటేలా బతుకమ్మ సంబురాలు

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబురాలు
- హనుమకొండలో బతుకమ్మ కార్నివాల్
- పల్లె, పట్నం తేడా లేకుండా బతుకమ్మ వేడుకలు
- ఆటపాటలతో ఆడిపాడుతున్న ఆడపడుచులు
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రులు
- రాష్ట్రానికే ప్రత్యేకమైన పండగ బతుకమ్మ
- బతుకునే తల్లిగా భావించే సంస్కృతికి నిలువుటద్దంలా నిలుస్తుందీ వేడుక.



హైదరాబాద్

రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. హనుమకొండలో బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వం ఘనంగా శ్రీకారంచుట్టింది. పూల పండుగను ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క లాంఛనంగా ప్రారంభించారు. బతుకమ్మ కార్నివాల్‌కు పెద్దసంఖ్యలో మహిళామణులు తరలివచ్చారు. మంత్రులు సురేఖ, సీతక్క మగువలతో కలిసి విరుల - మిగతా3లో



## టిఎస్ స్టిక్కర్ల స్థానంలో టిజీ స్టిక్కర్లు

- తెలంగాణ స్టేట్ పోలీస్ స్టిక్కర్లను తొలగించి, కొత్తగా 'తెలంగాణ పోలీస్' స్టిక్కర్లను అమర్చాలి
- అన్ని పెట్రోల్ వాహనాలు మరియు పోలీస్ స్టేషన్ వాహనాలను కొత్త రూపంలోకి తీసుకురావాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశం
- హైదరాబాద్ సిటీ పోలీసుల వద్ద ఉన్న అన్ని వాహనాలకు సుమారు రూ.1.6 కోట్ల వ్యయంతో ఈ ప్రక్రియ పూర్తి

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి గల గుర్తింపు గతంలో టిఎస్‌గా ఉండేది. ప్రభుత్వం దానిని కొత్తగా టిజీ గా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనకనుగుణంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన అన్ని వాహనాలపై ఉన్న తెలంగాణ - మిగతా3లో

## సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు



- తిప్పికొట్టిన భారత్
- ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి.

ENFORCEMENT DIRECTORATE

## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

- శ్రీలంక మహిళపై ఈడీ దర్యాప్తు
- భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు
- నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది.

# సింగరేణి ఉద్యోగులకు దసరా అడ్వాన్స్

- వారి ఖాతాల్లో రూ.25వేలు, రూ.12,500!
- రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తాత్కాలిక ఉద్యోగులకు కూడా పండుగ అడ్వాన్స్
- రెగ్యులర్, తాత్కాలిక ఉద్యోగులకు అడ్వాన్స్ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అర్హులైన రెగ్యులర్ ఉద్యోగులకు 25వేల రూపాయలు చొప్పున దసరా అడ్వాన్స్

హైదరాబాద్

తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగలు చాలా ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. ఈ రెండు పండుగలకు తెలంగాణ ప్రజలు చాలా ప్రాధాన్యతను ఇస్తారు. ఇక ప్రభుత్వాలు కూడా ఈ పండుగలకు ప్రజలకు సంతోషం కలిగేలా అనేక వరాలను ప్రకటిస్తూ ఉంటాయి .మరీ ముఖ్యంగా సింగరేణి అయితే తమ ఉద్యోగులకు దసరా పండుగకు శుభవార్త చెప్పి తీరుతుంది. ఈ ఏడాది దసరా పండుగకు కూడా సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. సింగరేణి ఉద్యోగులకు శుభవార్త సింగరేణి ఉద్యోగులు - మిగతా3లో



## కొత్త వారికే వీసా వార్షిక రుసుము

- 'హెచ్1బీ' వీసా ఫీజు పెంపుపై వైట్ హౌస్ కీలక ప్రకటన
- ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే
- ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు

# సీఎం రేవంత్.. బరితెగించి మాట్లాడుతున్నారు



- హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..
- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదు
- తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారు
- కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట.. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..?
- బతుకమ్మ పండుగ వచ్చిందని, పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడాలి
- లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు

హైదరాబాద్

సికింద్రాబాద్ కస్తూర్బానగర్‌లో వరద ముంపునకు గురైన 1,500 కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిత్యా వసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ నాలాలు క్లీన్ చేయటం లేదని విమర్శించారు. నగరంలో 7, 8 - మిగతా3లో

## ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్ హ్యాక్.. పాక్, టర్కీ జెండాలు పోస్ట్ చేసిన హ్యాకర్లు

# జియో,బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సక్రమంగా అందించాలి.





**ఏపీ ఆదివాసీ జేఏసీ.**

**దేవారం గ్రామంలో కొత్త సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలి.**

**జియో,బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోరా?**

**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం:** ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం,దేవారం గ్రామంలో సుమారు ఐదు వందల మంది కస్టమర్స్ జియో మరియు బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సక్రమంగా లేక పోవడంతో ప్రజలు,ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ ఇటీవల కాలంలో కొత్త స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ సమయంలో యజమాని సెల్ ఫోన్ నెంబర్ కి వచ్చిన ఓటిపి చెప్పాలి.లేదా యాప్ ద్వారా ఫెసియల్ రికైగ్నేషన్ తీసుకోవాలి.ఈ ప్రక్రియ జరగాలంటే తప్పని సరిగా ఫోన్ సిగ్నల్స్ ఉండాలన్నారు. మొదటి రోజు కొత్త స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయదానికి వచ్చిన సచివాలయ సిబ్బందికి ఫోన్ కి సిగ్నల్స్ సక్రమంగా లేక సర్వర్ పనిచేయకపోవడంతో మరొక రోజు ఇస్తామని వాయిదా వేసుకున్నారు.మొత్తానికి ఎలాగోలాగ కొత్త స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేశారు.ఇటీవల కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకి వారి పోస్టల్ అకౌంట్ లో డబ్బులు తీసుకోవాలని దేవారంలో ఉన్న పోస్ట్ ఆఫీసుకి వెళ్తే ఫోన్ కి జియో, మరియు బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సక్రమంగా లేక పోవడంతో పెమెంట్లు అవ్వక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ జియో మరియు బీఎస్ఎన్ఎల్ ఫోన్ సిగ్నల్స్ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు రోజు వారీ పనులకు ఎల్లలేక పోతున్నారన్నారు. దేవారం గ్రామాన్నికి కిలో మీటరు న్నర దూరంలో ఉన్న పోతవరం గ్రామంలో జియో టవర్ ఉన్న సిగ్నల్స్ సక్రమంగా రావటం లేదన్నారు.మరియు దేవారం గ్రామాన్నికి అర కిలో మీటరు దూరం లో ఉన్న పోతుకొండ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఉన్న సిగ్నల్స్ సక్రమంగా రావటం లేదన్నారు.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి జియో మరియు బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సక్రమంగా అందించాలి.మరియు దేవారం గ్రామంలో కొత్త సెల్ ఫోన్ టవర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.


# కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు

**జమ్మికుంటలో నివాళులు అర్పించిన పద్మశాలి సంఘం నాయకులు**

**బాపూజీ సేవలు చిరస్మరణీయం...యువతకు ఆదర్శప్రాయం**

**బాపూజీ విగ్రహ ఏర్పాటుకై ముందుకు సాగుతాం....**

**పట్టణ పద్మశాలి సంఘం నాయకులు**



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట** :జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పోరాట యోధుడు గొప్ప త్యాగశీలి, పద్మశాలిల అభ్యున్నతికి కృషి చేసి,తెలంగాణ సాధనకై పాటుపడిన మానవతావాది,ఉద్యమనేత, ఆదర్శవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారి సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడి,మూడు తరాల ఉద్యమాల్లో పాల్గొని ఎన్నో పదవులను అధిరోహించి, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షే ధ్యేయంగా ఉద్యమిస్తూ బడుగు,బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించారన్నారు.అన్ని వర్గాల వారిని ఏకం చేసి తెలంగాణ సాధనలో ముందుకు నడిపించారని తెలిపారు. పదవులను, బిరుదులను కాదని తన జీవితాన్ని సమాజానికి బహుమతిగా ఇచ్చారని,తాను చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయని అన్నారు.చేనేత వృత్తిని కాపాడటానికి ఎంతో కృషి చేశారని,చేనేతల అభ్యున్నతికి, పద్మశాలిలను సంఘటితం చేస్తూ,చేనేతల పక్షాన అనేక విధానాలు అమలులోకి తెచ్చారని వారు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పద్మశాలి సంఘం నాయకులు, పద్మశాలి బంధువులు అరుకాల వీరేశలింగం,ఉడుత రమేష్, కొడం డా.వీరస్వామి, సిరిమల్లె జయేంద్ర,గాజంగి వీరన్న, ఒళ్ళల రవీందర్,బోగ శ్రీనివాస్,గుట్ల మల్లికార్జున, కొండ రమేష్, గాజంగి వెంకన్న,వలస గణేష్,చందనాల జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ టి యు సి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోండి.

- అబద్ధాలు చెప్పి కార్మికులను మోసం చేస్తున్న కార్మిక సంఘాల తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దు.
- ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రం ఇస్తే ఫేక్ న్యూస్ అంటారా..?
- పాత ఫోటో పెట్టి కార్మికుల ను ఏఐటియుసి మోసం చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తారా... సిగ్గు ఉండాలి హెచ్ ఎం ఎస్ నాయకులకు.
- ధర్నా లో పాల్గొన్న కార్మిక వర్గానికి అభినందనలు తెలిపిన ఏఐటియుసి నాయకులు.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న చరిత్ర కలిగిన ఏఐటియుసి యూనియన్ పై ఐఎన్టీయుసి, సిఐటియు, హెచ్ ఎం ఎస్ యూనియన్ లు అనవసరపు విమర్శలు సోషల్ మీడియాలో చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని ఓసిపి 5 లో జరిగిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మూడు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో దాదాపు 28 డిమాండ్ లను చర్చించగా 14 డిమాండ్ లను యాజమాన్యం అంగీకరించిందిని వాటి అమలు కోసం సర్క్యులర్ లు యాజమాన్యం ఆరు నెలలు గడిచినా జారీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తే ఏఐటియుసి యూనియన్ సెప్టెంబర్ 12 న హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామని వారు పేర్కొన్నారు. దీనిని అలుసుగా తీసుకుని ఐఎన్టీయుసి, సిఐటియు, హెచ్ ఎం ఎస్ యూనియన్ లు అడ్డు అదుపు లేకుండా తమ ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ను అయోమయానికి గురి చేయడం జరిగిందని వారు ఆరోపించారు. సెప్టెంబర్ 12 న హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశం లో సి అండ్ ఎండి పాల్గొనకుండా మంత్రి వర్యులు రమ్మంటున్నారని గుర్తింపు సంఘం ఏఐటియుసి తో ఎలాంటి చర్చలు జరుపకుండా వెళ్ళడం వల్లనే ఏఐటియుసి ఆ సమావేశాన్ని బహిష్కరించామని వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి ని కాదని, సర్కారు సంఘం ఐఎన్టీయుసి నాయకుల మాటలు విని అవమానపరిచే విధంగా సి అండ్ ఎండి వ్యవహరించినట్లు వల్లే ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి పోరుబాట కు పిలుపు నిచ్చి సెప్టెంబర్ 19 న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద సమస్యల పరిష్కారం లో యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన కు నిరసనగా ధర్నా లు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్జీ వన్ ఏరియా లోని కార్మికుల కు వారు అభినందనలు తెలిపారు. ధర్నా అనంతరం ప్రభుత్వం నుంచి పిలుపు రావడం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి శనివారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దీనిని హెచ్ ఎం ఎస్ యూనియన్ ముఖ్యమంత్రి ఢిల్లి లో ఉన్నాడని, ఇది ఫేక్ న్యూస్ అని, పాత ఫోటో పెట్టి ఏఐటియుసి నాయకులు కార్మికుల ను మరోసారి మోసం చేస్తుందని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని వారు ఆరోపించారు. హైదరాబాద్ లో వివిధ సమీక్ష సమావేశాల్లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ని డిల్లీ లో ఉన్నాడని హెచ్ ఎం ఎస్ యూనియన్ కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తూ ఏఐటియుసి ని బద్నాం చెయ్యడానికేనని వారు మండి పడ్డారు. సింగరేణి లో అవగాహన లేని సంఘాలు కార్మికుల కు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారని వారు పేర్కొన్నారు. తమ పైరవీల కోసం ఏఐటియుసి ని బద్నాం చేసి సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం తో మిలాఖతై సింగరేణి లో కార్మికుల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని వారు ఆరోపించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు. కనుక కార్మిక సోదరులు వివిధ సంఘాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మకుండా తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలని, కార్మికుల కు అండగా ఏఐటియుసి ఉంటుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, నాయకులు బోగ సతీష్ బాబు, ఎం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన యాక్టర్ శివారెడ్డి

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా దసరా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించడానికి సినీ యాక్టర్ శివారెడ్డి ఆదివారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంకు రావడం జరిగింది.ఈ సందర్భంగా శివారెడ్డి తో పాటు సింగరేణి జిఎం, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రానున్న దసరా ఉత్సవాలను రామగుండం ప్రాంత ప్రజలు ఎన్నడూ చూడని విధంగా బ్రహ్మాండమైన విధంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఈ ఉత్సవాలకు సినీ యాక్టర్లు యాంకర్లు డాన్సర్లు తదితరులు రానున్నారని తెలిపారు .రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఉత్సవాలను తిలకించడానికి అధిక సంఖ్యలో రావాలని కోరారు.

## కార్మికులు చేసిన ధర్నాకు దిగి వచ్చిన ప్రభుత్వం

- వాసిరెడ్డి సీతారామయ్య ..

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి కార్మికులు చేసిన ధర్నాకు బయపడి రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు రావాల్సిన ఆర్థిక లాభాలు వెల్లడిస్తారని ఒక ప్రకటనలో గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు, సింగరేణి లో ధర్నా విజయవంతం చేసి లాభాల్లో వాటా సాధించుకుంటున్న కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆచార్య.కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ.వర్ధంతి సందర్భంగా

జనగామ లోని వీవర్స్ కాలనీలో ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించడం జరిగినది




**సామాన్యుడి అస్త్రం జనగామ :** దేశ స్వాతంత్ర సమరయోధుడు.తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, మాజీ మంత్రివర్యులు ఆచార్య.కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ.వర్ధంతి సందర్భంగా జనగామ లోని వీవర్స్ కాలనీలో ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు యెనగందుల కృష్ణ సేవా సమితి సభ్యులు గుర్రం నాగరాజు అంకం తిరుమలేష్ కొండ మల్లికార్జున్ సిదిరాల.గణేష్ బిర్రు విష్ణు కుందారం బైరనాథ్ కామిని వేణు గోపాల్ మరియు.గర్దాస్ శేఖర్ బిట్ల శంకర్ కుందారం గణేష్ యెనగందుల చంద్రం కొండ శ్రీను బిట్ల భాస్కర్ దోర్నాల సదానందం పల్ల రాహుల్ మెరుగు కనకయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించడం జరిగినది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని వారే మాకు స్ఫూర్తి అని సేవాసమితి సభ్యులు ఆ మహనీయుని స్పందించుకుంటూ నివాళులు అర్పించడం జరిగినది

## జనగామ అమ్మ ఫౌండేషన్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు పుల్లూరి రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం భార్య లక్ష్మి కూతురు కుమారులు అర్చన అమర్నాథ్ మణికంఠ స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీంరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ఈరోజు పుల్లూరి రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు ప్రజలు యువత వారి వారి గ్రామస్థాయి మండల స్థాయిలో నిరాశ్రయులకు అనాథలకు నిరుపేదలకు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలిని తీర్చాలని ప్రజలకు యువత పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో జనగామఅమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, పండుగ నరేష్ బింగి నరసింహులు, కొత్తపల్లి బ్రదర్స్ సుధాకర్, ప్రకాష్ ,రాజు, విక్రమ్ ,గజ్జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గవర్నర్ ద్వారా ప్రశంస పత్రం అందుకున్న సిద్దిపేట జిల్లా అధికారులు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** తెలంగాణ గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై వివిధ రంగాలలో సేవలందించిన అధికారులను సంస్థలను 1 సంవత్సరం పైగా 31 జిల్లాల్లో ప్రజలతో ఆశాగీతాంజలి వేదిక ద్వారా 8300 కి మీ మేర ప్రయాణం చేసి ప్రముఖ రంజీ క్రికెటర్ నాగేంద్ర నేరుగా సంప్రదించి గుర్తించడం ద్వారా వారికి నేడు గౌరవ తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు మరియు మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారి ద్వారా ప్రశంస పత్రం అందుకున్న సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్ను శ్రీనివాస్ రావు మరియు తొగుట సీఐ ఎస్. కె లతీఫ్ పాల్గొన్నారు

# రాజకీయ లబ్ధి కోసం విమర్శిస్తే సహించేది లేదు

**తమ స్థలాలకు గతంలోనే కోర్టు క్లీన్ చీటీ ఇచ్చింది**

**పనికిమాలిన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తాం**

**బిఆర్ఎస్ నేత బూరుగుపల్లి తాజా మాజీ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** : ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం తమపై విమర్శలు చేస్తే సహించేది లేదని ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల పేరిట తమ కుటుంబాన్ని వివాదంలోకి లాగుతే బిజెపి నేతలపై పరువు నష్టం దావా వేస్తామని వంటేరు విజయవర్ధన్ రెడ్డి హెచ్చరించారు ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నీళ్లకు ప్రతాప్ రెడ్డి గారి వెంచర్కు ఎలాంటి సంబంధం లేదు అని తెలిపారు మత్తడి నీళ్లకు వెంచర్ కు కిలోమీటర్ దూరం ఉంది అని తెలిపారు మత్తడి నీళ్లు వెళ్లే మార్గం పార్టీవేశ్వర నగర్ లో ఉండేది కానీ అప్పుడున్న మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అవినీతి మత్తుల జోగుతూ ఎంతసేపు ప్లాట్ల మీద , ఫామ్ హౌస్ ల నిర్మాణాల మీద , ఉన్న శ్రద్ధ ఆరోజు గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో లేదన్నారు భాస్కర్ తన హయాంలో అభివృద్ధిని గాలికి వదిలేసి అవినీతికి అక్రమాలకు పాల్పడి మీ హయాంలో కల్వర్టులు మూసుకుపోయిన కూడా భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్న విషయం తెలిసి కూడా పట్టించుకోకుండా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు ఆరోజు మీరు చేసిన ఘనత వల్లే ఈరోజు ప్రజ్ఞాపూర్ ఊర చెరువు నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని తెలిపారు దాని పాపం మీదేనన్నారు మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇప్పటికైనా పార్టీవేశ్వర నగర్ ప్రజ్ఞాపూర్ మత్తడి కల్వర్టు పనులకు మీ ఎంపీ గారి నిధుల తీసుకువచ్చి కల్వర్టు పనులను పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులకు సవాల్ విసిరారు ఇప్పటికీ వరకు మీ ఎంపీ నిధులనుండి ఒక్క రూపాయి అయినా గజ్వేల్ అభివృద్ధికి తీసుకువచ్చార అని ప్రశ్నించారు గతంలో కెసిఆర్ ప్రభుత్వం కల్వర్టు పనులకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ప్రస్తుతమున్న ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు గాడిపల్లి భాస్కర్ గారు మీరు మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు మీరు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మీరు చేసిన అక్రమ అవినీతిలను కప్పిపుచ్చుకోవడానికి కల్వర్టుల మూసివేతకు కారణమైన అప్పటి మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ రాజకీయ లబ్ధి పొందాలని ఉద్దేశంతో చేస్తున్న అవగాహన లేకుండా మతిభ్రమించి మాట్లాడుతున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు మీ మున్సిపల్ చైర్మన్ హయాంలోనే మా యొక్క వెంచర్ లో 216 ప్లాట్లకు చట్టాపరంగా అనుమతులు వచ్చాయన్నారు అది తెలిసి కూడా మీరు సోయి లేకుండా మాట్లాడటం చాలా సిగ్గుచేటని తెలిపారు మా వెంచర్ కు అన్ని రకాలుగా చట్టాపరమైన అనుమతులు ఉన్నాయని ఎక్కడ కూడా అభియోగాలు లేవని తెలిపారు గత ఎన్నికలలో గజ్వేల్ ప్రజలు మీకు డిపాజిట్ లు కూడా రాలేదని, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో గెంటేసిన మీ వక్రబుద్ధి మారలేదని బిజెపిలో చేరి ఐదు ఓట్లు 10 ఓట్లు లేని మాట్లాడుతూ రాజకీయంగా లబ్ధి పొందాలనే మీ దురాచాలన చాలా సిగ్గుచేటని తెలిపారు కానీ గజ్వేల్ మున్సిపల్ ప్రజలు చాలా చైతన్యవంతులని మీకు రాజకీయంగా రిటైర్మెంట్ ఇచ్చేశారని ఇప్పుడు మీరు నిర్మించుకున్న ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకోవాలని హితవు పలికారు గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంచర్ విషయంలో ఎన్నో ఇబ్బందులు పెట్టిన చట్టపరంగా ఎదుర్కొని కలెక్టర్ ఆర్డీవో ,ఎమ్మార్వో ఇరిగేషన్ ఎస్సీలు ఈ ఈ లు అన్ని రకాలుగా దర్యాప్తు చేసి అన్ని రకాలుగా అనుమతులు ఉన్నాయని ఆ విషయాన్ని హైకోర్టు కూడా వెంచర్ సక్రమంగా ఉందని చెప్పడం జరిగిందని హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చి అన్ని విధాల అనుమతిలిచ్చి తమకు ఫేవర్ గా జడ్జిమెంట్లు కూడా వచ్చాయన్నారు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆధారాలను ఈరోజు మీడియా ముఖంగా ఆధారాలను చూపించారు కొంతమంది జ్ఞానం లేకుండా పది ఓట్లు లేనోళ్లు కూడా మాట్లాడటం చూస్తే జాలేస్తుందని తెలిపారు ఇప్పటికైనా పనికిమాలిన ఆరోపణలు మానుకొని నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు లేనిపక్షంలో ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టారీత్యా కేసులు వేసి పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బెండ మధు గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా కౌన్సిలర్ మరికంటి కనకయ్య నాయకులు అహ్మద్, దాకా నీ బిక్షపతి, ఎల వెంకటేశం, సాయి, చేవర్తి సురేష్, యూత్ అధ్యక్షుడు స్వామి చారి తదితరులున్నారు

# విద్యార్థిపై ఉపాధ్యాయుడు విచక్షరహిత దాడి

**గజ్వేల్ మహతి విద్యానికేతన్ పాఠశాలలో ఘటన**

**సోషల్ మీడియాలో వైరల్ గా మారిన చితకాబాదిన వీడియో**

**విచక్షరహితగ దాడి చేస్తే అపస్మారక స్థితిలోకి వెళ్లి జరగ రానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు**

**ఆలస్యంగా వెలుగులోకి**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** : గజ్వేల్లో 6వతరగతి విద్యార్థిని ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా బాదిన వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళితే గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని మహతి విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాలకు సమీపంగా నివాసముంటున్న షాదుల్ల అనే విద్యార్థి 6వ తరగతి చదువుతున్నాడు. అయితే అదే పాఠశాలలో ఆంజనేయులు అనే వ్యక్తి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా విద్యార్థి షాధుల్లా హెూమ్ వర్క్ విషయంలో చిన్న తప్పిద్ధం చేశాడని ఉపాధ్యాయుడు ఆంజనేయులు షాదుల్లను కర్రతో పిడి గుద్దులు గుద్దుతు తీవ్రంగా కొట్టి గాయపరిచాడు. దీంతో షాదుల్లకు తలకు, తొడ భాగాలకు తీవ్ర గాయాలయ్యి ఆసుపత్రిలో చికిత్సలు చేయించారు తల్లిదండ్రులు. అయితే ఈ ఘటన జరిగి వారం రోజులు కావొస్తున్న బయటికి పొక్కకుండా యాజమాన్యం తల్లిదండ్రులను మెప్పించుకున్నారని సమాచారం. కాగా నేడు వాట్సాప్ గ్రూపులలో సిసి కెమెరా వీడియో చక్కర్లు కొట్టి వైరల్ గా మారింది. విద్యార్థి షాదుల్లను తీవ్రంగా గాయపరిచిన ఉపాధ్యాయుడు ఆంజనేయులుపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు,ఈ వీడియోను చూసిన వారు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. చూడాలి మరి విద్యార్థిని గాయపరిచిన ఉపాధ్యాయుడిపై, విషయాన్నీ కప్పిపుచ్చిన పాఠశాల యాజమాన్యంపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారో ఇక..







## పచ్చని రైతు పొలాలలో రీజినల్ రింగ్ రోడ్డు వద్దు మార్కింగ్ మార్చాలి

**సిపిఎం పార్టీ డిమాండ్**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** : ఫరూఖ్ నగర్ మండలంలోని అయ్యవారిపల్లి చించోడు భీమారం ఉప్పరి గడ్డ తండా లో త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ వస్తున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ నాయకులు ఆదివారం నాడు అయ్యవారిపల్లి త్రిబుల్ ఆర్ రీజినల్ రోడ్డు వస్తున్న ప్రదేశాన్ని రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ షాద్నగర్ కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని రైతులు ఆధర్య పడొద్దు అని అండగా ఉంటామని అన్నారు.గతంలో చేసిన మార్పింగ్ ప్రకారమే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు అన్నారు గతంలో 472 సర్వే నంబర్లు సర్వే జరిగింది పాత పద్ధతి ప్రకారం అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అదికాకుండా ప్రస్తుతం కొత్తగా సర్వే నంబర్ 486. నుంచి.499. వరకు మరియు 504..689 వరకు మొత్తం 37 సర్వే నంబర్లు రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహ దారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఎక్కువమంది ఉన్నారని, 300 మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి మార్ఫింగ్ పాత పద్ధతి ప్రకారం చేసి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి 300 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు ఎకరాల భూమిని విత్తనాలు ద్వారా రైతులు భూమిని ఒకరికి ఒక ఎకరం భూమి కూడా లేదని, అలాంటప్పుడు గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని . ఫరూక్నగర్ భీమారం చించోడు అయ్యవారిపల్లి ఉప్పరిగడ్డ కేశంపేట్ మండలంలో తొమ్మిది రేకుల నిర్దావెల్లి కొందుర్గు మండలంలో చెరుకుపల్లి వనంపల్లి తుంపల్లి ఆగిరాల తంగళ్ళపల్లి గంగన్నగూడ. గ్రామాలలో పాత అలైన్మెంట్ ప్రకారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అదేవిధంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు.ఇట్టి సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్న సన్న కారుల రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సుదర్శన్ రెడ్డి వెంకటయ్య. చంద్రకాంత్. రజనీకాంత్. ఎం సత్యం. పి సాయన్న. పూజారి సత్తయ్య శ్రీధర్ నాయక్. సూర్య నాయక్ భాస్కర్ నాయక్ శ్రీకాంత్ యాదయ్య హరీష్ వెంకటయ్య మాధవి నవీన్ శివ నర్సింలు కృష్ణా సాయన్న జ్యోతి బాబు గోపాల్ నరేష్ శివయ్య సత్యం శ్రీకాంత్ తదితరులు పనులు పాల్గొన్నారు..

## జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్ వెళ్లే దారిలో గత కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో

**కాలనీ అంధకారం నెలకొందని కాలనీ వాసులు వాపోతున్నారు**




**సామాన్యుడి అస్త్రం జనగామ** : మండల పరిధిలోని జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్ వెళ్లే దారిలో గత కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీ అంధకారం నెలకొందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు సమస్యను విన్నవించుకున్న కూడా పట్టించుకున్న పాపాన పోలేదని,వర్షకాలం ప్రభావం వళ్ల రాత్రిళ్ళు విషపురుగులతో ప్రమాదం పొంచివుందని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ విమర్శించారు. ఇకనైనా సమస్యను పట్టించుకొని వీధి దీపాలు సరి చేయాలని ఆయన కోరారు

## అలుపెరుగని పోరాటం యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు**

**సబ్బుబిళ్ళ మీద లక్ష్మణ్ చిత్రం చూపరులను ఆకట్టుకుంది**






**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ వాది, బలహీన వర్గాలు స్ఫూర్తి ప్రదాత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా సబ్బుబిళ్ల మీద చిత్రాన్ని చిత్రించి ఘన నివాలు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన అలుపెరుగని పోరాట యోధుడు, ఉద్యమజీవి కొండా లక్ష్మణ్ గారు అని సేవలను కొనియాడారు.

## ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**పితృపక్షాల అల్పాహారం పంపిణీ ముగింపు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మహాలయ అమావాస్య రోజు వరకు గత 15 రోజులుగా పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం అల్పాహార పంపిణీ నిర్వహించడం అభినందనీయమని, ప్రతిరోజు క్రమం తప్పకుండా అల్పాహారం లాభా పేక్ష లేకుండా అందజేసిన సామా శ్రీధర్ కు, అల్పాహారం పంపిణీ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,నాయకులు తోట బిక్షపతి, ఆదిమూలం నారాయణ, తోడుపునూరి కాశీనాథ్, సిరిపురం సత్యనారాయణ, అంతునూరి శివకుమార్,కైలాస ప్రశాంత్ ,బి, సంతోష్, అత్తెల్లి నాగేందర్, సామ శ్రీధర్, కొడిప్యాక రాజశేఖర్, గందే సంతోష్, చెన్న మధు, దూబకుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## అమావాస్య.. అన్నదానం..

**అన్నవితరణ దాత జిటి సంతోష్ శ్యామల..**

**కట్ట మైసమ్మ ఆలయానికి 50 ప్లేట్లు 20 గ్లాసులు అందించిన గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి..**



**సామాన్యుడి అస్త్రం -షాద్ నగర్** :మానవులుగా మనకు ఎవరు ఏమి ఇచ్చినా సరే మళ్లీ కావాలంటాం.. కానీ కడుపునిండా అన్నం పెడితే మాత్రం ఏమి కావాలని అడగరని నిరూపిస్తున్నారు. షాద్ నగర్ శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయ నిర్వాహకులు. ప్రతి నెలలో వచ్చే అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పేదలకు ప్రతినెలా అమావాస్య రోజున కడుపునిండా అన్నం పెడుతున్నారు.షాద్ నగర్ పట్టణంలోని భగత్ సింగ్ కాలనిలో శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ దేవాలయంలో కూడా ప్రతినెల అన్నదానం చేస్తున్నారు. ఈరోజు షాద్ నగర్ పట్టణానికి చెందిన జిటి సంతోష్ శ్యామల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆలయానికి 50 ప్లేట్లు 20 గ్లాసులు బకరించిన మాజీ గ్రంథాల కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి. అన్నదానం అంటే ఏదో ఓ రకం కాకుండా అన్నం, పప్పుకూర, స్వీట్ రైస్, పులిహోర, సాంబారుతో అన్నం పెడుతుండడం విశేషం. అన్నవితరణ మరియు సామాగ్రి దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ గౌరవ అధ్యక్షులు నల్లమోని బిక్షపతి గౌరవ ఉపాధ్యక్షులు జిటి సంతోష్ ఉపాధ్యక్షులు రోమియో రమేష్ ట్రెజరర్ అందె రాజేశ్వర్ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, అందె జంగరాజ్ ముదిరాజ్ ప్రచార కార్యదర్శి మంచిర్యాల సురేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి అని ఆదివాసుల భారీ ర్యాలీ

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు మండల కేంద్రంగా మణుగూరు మండల ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేశారు. అంబేద్కర్ సెంటర్లో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్ష బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మూలవాసులు/ఆదివాసుల అస్తిత్వ మన పోరాటాల కారణంగా మానసికంగా, సామాజికంగా, నాగరికంగా, భౌగోళికంగా ఇతర సమాజానికి భిన్నమైన మన ఆదివాసి సామాజిక, భద్రత, అభివృద్ధి, రాజకీయ పరిపాలన భద్రతను అందించడం కోసం భారత రాజ్యాంగంలో 5,6 షెడ్యూల్ పరిపాలన విధానాలను రూపొందించి. మా యొక్క ఆవాస భూభాగ్యం అంతా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించడం జరిగింది.ఎస్టి జాబితాలోని 09 తేగలలో స్థానిక షెడ్యూల్ ప్రాంతా ఏజెన్సీ ట్రైబ్స్ అంటే 342 ఆర్టికల్ ప్రకారమైన గుర్తించబడ్డ వారిని మాత్రమే చెయ్యాల్సిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను దశాబ్దాలుగా అక్రమంగా ఎస్టి జాబితాలో చేర్చబడ్డ లంబాడాలు దోచుకుంటున్నారు. ఈ దోపిడిని ప్రజా ఉద్యమం ద్వారా ప్రతిఘటిస్తూనే ఎస్టీ జాబితా నుండి లంబడాలని తొలగించే వరకు న్యాయపోరాటం చేస్తాము. అందులో భాగంగా 1976లో ఎస్టీ జాబితాలో కలపబడని





నోటిఫికేషన్ లంబాడీలను 342 ఆర్టికల్ ప్రకారం గుర్తించబడలేదని, కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి ఆధారాల సేకరించి సుప్రీం కోర్టులో కేసు నమోదు చేయడం జరిగింది. 1976 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లంబాడీలు బీసీలుగా ఉన్నారు అప్పుడు వారి జనాభా లక్ష కంటే తక్కువ ఉన్నారు కాని 1976-78 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ వచ్చింది. అటువంటి సమయంలో పార్లమెంటులో ఎటువంటి చర్చ జరగలేదు అలాంటి సమయంలో ఎలా ఇస్తారు? మరి ఇది ఇలా ఉండే 1971 జనాభా లెక్కల ప్రకారం 96000 ఉన్నారు. లంబాడాలు 1981 వచ్చేసరికి తెలుసుకొని మహారాష్ట్ర రాజస్థాన్ రాష్ట్రాలు నుండి వలసలుగా వచ్చి రెండు లక్షల పైగా చేరుకున్నారు. ఆదివాసి జనాభా మాత్రం 1971లో ఒక లక్ష 13వేల మంది ఉన్నారు. ఇదే లంబాడి జనాభా 2001 నాటికి ఏకంగా 9 లక్షలు పెరిగి ఇప్పుడు 2025 నాటికి 40 లక్షలు జనాభా ఉన్నామని రాజకీయ పార్టీలను కూడా బెదిరింపులకి పాల్పడుతున్నారు. ఇదే ఆదివాసి జనాభా 12 నుండి 15 లక్షలు వరకు ఉంది. కాబట్టి ప్రతి శాఖల్లో ఉద్యోగాల్లో వందకి 93 ఉద్యోగాలు లంబాడీలు మన ఉద్యోగాలు కొల్లగొడుతున్నారు. కావున రాజ్యంగా సవరణ జరపకుండా అక్రమంగా ఎస్టి జాబితాలో చేర్చిన లంబాడాలను తక్షణమే ఎస్టి జాబితా నుండి తొలగించాలని కోరుతున్నామన్నారు.

# మానవత్వం చాటుకున్న గాయత్రి ఫస్ట్ ఎయిడ్ వైద్యులు కొలిశెట్టి నరేష్

**గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు డాక్టర్ కొలిశెట్టి నరేష్ వెన్నుపూస ఆపరేషన్ చేపించి మానవత్వాన్ని చాటుకున్నాడు**

**సామాన్యుడి అస్త్రం వైరా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బర్మా క్యాంపుకు చెందిన గుబ్బల సతీష్ గోడ కూలి నడుం మీద పడడంతో నడుము భాగం నుంచి రెండు కాళ్లు పక్షవాతం వచ్చాయి ఎన్నో రకాల వైద్యాలు చేపించారు ప్రాణాలతో బయటపడ్డాడు తప్ప తమ్ముడికి రెండు కాళ్లు మాత్రం రాలేదు నడుము భాగం కూడా బాగా సచ్చు బడిపోయింది పడుకొని పడుకొని మంచానికే పరిమితం అవడం వల్ల నడుము భాగం పెద్ద గడ్డలాగా తయారై ఇంకెప్పటికీ కూర్చోలేని పరిస్థితి వచ్చింది పాపం పడుకోలేదు నిలబడలేదు కూర్చోలేడు ఆ నరకం అనుభవిస్తున్న సమయంలో తన బాధను చూసి ఆ తల్లిదండ్రులు నాకు కాల్ చేయగానే ఇంటికి వెళ్లి పరామర్శించి ఒక 5000 రూపాయలు సహాయం చేసి ఇంట్లో నిత్యవసర సరుకులు అందించడం జరిగింది ఖమ్మం మమత హాస్పిటల్ లో మన గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా నా సొంత ఖర్చులతో వెన్నుపూస గడ్డ ఆపరేషన్ చేసి తన ప్రాణాలు కాపాడడం జరిగింది ఈరోజు డిశ్చార్జ్ చేసిన తర్వాత మన గాయత్రి హాస్పిటల్ కి వచ్చి బ్రదర్ గుబ్బల సతీష్ తన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు సచ్చుబడిన కాళ్ళకి కూడా త్వరలో ఆపరేషన్ చేస్తారని మమత హాస్పిటల్ సిబ్బంది తెలపడం జరిగింది వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ప్రస్తుతానికి చేపించమని డాక్టర్ గారు సూచించారు ఆ అబ్బాయి సంతోషం మాటల్లో చెప్పలేనిది ప్రాణాలతో అయితే సతీష్ బయటపడ్డాడు ఇంట్లో ఖర్చులకి కూడా లేవంటే ఈరోజు కొంత సహాయం అందించాను గుబ్బల సతీష్ ఆరోగ్యం గా తిరిగి రావడంతో ఆ తల్లిదండ్రుల ఆనందం మాటల్లో చెప్పలేనిది. త్వరలో నువ్వు పూర్తిగా కోలుకొని మాలాగా జనసంద్రంతో మమేకమై తిరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా బ్రదర్ సతీష్




# చలో కొత్తగూడెం సెప్టెంబర్ 24 జరుగు క్విట్ ఆదివాసి మహా ర్యాలీని జయప్రదం చేయండి

**లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి**

**ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** ది.24/09/2025 నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంగా సెప్టెంబర్ 24న జరుగు క్విట్ ఆదివాసి మహా ర్యాలీ కార్యక్రమం సందర్భంగా ది 21/09/2025 నాడు మణుగూరు మండల పరిధిలో వివిధ ఆదివాసి గ్రామాలలో ఆదివాసి ప్రజానీకానికి కరపత్రాలు అందించడం జరిగింది. దీనిలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఏరియాలలో ఆదివాసి మహిళలకు కరపత్రాలను అందిస్తూ, మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్ మాట్లాడుతూ 1950 జనవరి 26 భారత రాజ్యాంగం ద్వారా లంబాడీలను ఎస్టీలుగా గుర్తించలేదు, కేవలం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 9 ( కోయ , గోండు, పరదాన్, నాయక్ పొడ్, కోలం, అంద్, కొండ రెడ్డి, చెంచు, మన్నె వార్) తెగలను మాత్రమే భారత రాజ్యాంగం గుర్తించింది, 1977 సంవత్సరంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఎన్నికలలో గెలవడానికి, ఎస్సీ ఎస్టీ పార్లమెంటు స్థానాలకు పునవ్యవస్థీకరణ తీసుకొచ్చి, ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత 149 జీవోని జారీ చేయించి అమాయకపు ఆదివాసుల గుంపులోకి తోడేళ్లు మందని వదిలిన మాదిరిగా లంబాడీలను ఎస్టీ జాబితాలోకి అక్రమంగా చేర్చారు. అంతేకానీ భారత రాష్ట్రపతి నోటిఫికేషన్ పార్లమెంట్ కమిషన్ లోక్ సభ,రాజ్యసభలో ఎటువంటి చర్చలు జరగకుండానే లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారు. 1961 సంవత్సరంలో ఆదివాసీల జనాభా శాతం 76.93%, లంబాడీల జనాభా శాతం 23.07%. 2024 సంవత్సరంలో ఆదివాసీలో జనాభా శాతం 30% లంబాడీల జనాభా శాతం 70.00% . 1961 నుంచి 2025 వరకు ఆదివాసుల జనాభా 4 లక్షల నుంచి 12 లక్షలు మాత్రమే పెరిగింది. కానీ లంబాడీల జనాభా 96000 నుంచి 40 లక్షలకు ఎలా పెరిగింది ఇది వలసలు కాదా..? ప్రభుత్వానికి తెలియదా..? రాజస్థాన్ మహారాష్ట్ర గుజరాత్ మొదలగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి విపరీతంగా వలసలు వచ్చి మా ఆదివాసి రిజర్వేషన్లు దోచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల విద్య అభివృద్ధి కొరకు సీబీఎస్ సిలబస్ ఏకలవ్య మోడల్ స్కూల్ లనూ ఏర్పాటు చేస్తే దానిలో70% శాతం అడ్మిషన్లను లంబాడీలు దోచుకుంటున్నారు కేవలం 25% సీట్లు మాత్రమే మా ఆదివాసీలకు అందుతుంది. ఇలా మా విద్య ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ లంబాడీలు దోచుకుంటూ, విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో లంబాడి వర్గం వారే ఉన్నత స్థాయిలో ఉంటున్నారు, నిజమైన మా ఆదివాసీలకు దక్కవలసిన రిజర్వేషన్ మొత్తం వారే దోచుకుంటున్నారు. కావున లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొత్తగూడెంలో క్విట్ ఆదివాసి మహా ర్యాలీ కార్యక్రమం తీసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ఆదివాసి ప్రజానికం విద్యార్థులు యువకులు మహిళలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్యదర్శి వాగుబోయిన శ్రీను, మహిళ కార్యదర్శి చింతం చంద్రకళ, సోలం సుమలత, మణుగూరు డివిజన్ ఉపాధ్యక్షుడు సోలం వెంకటరమణ, ఆదివాసీ నాయకులు పాయం నాగరాజు, గ్రామం మహిళలు పాల్గొనడం జరిగింది.





## ప్రముఖ వేద పండితులు భాను శర్మకు పరమార్శ..

**పరమార్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..**




**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణ ప్రముఖ వేద పండితులు భాను శర్మ ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో బాధపడుతూ వైద్యం పూర్తి చేయించుకున్న అనంతరం పట్టణంలోని సాయిబాబా కాలనిలోని భాను శర్మ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెసలుసుకుని పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్,నాయకులు శ్రీకాంత్ గౌడ్ జయంత్ రెడ్డి,ఎస్.పి శివ, మాధవరెడ్డి,సాయి ప్రసాద్ రెడ్డి,దినేష్ సాగర్, అమర్నాథ్ రెడ్డి, నరేష్, అభిలాష్, శ్రీను, మధు,బండారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

## అమావాస్య అల్పాహార పంపిణీ కార్యక్రమం




**సామాన్యుడి అస్త్రం జనగామ :** వాసవి క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో నాళ్ల మధు ఆధ్వర్యంలో అమావాస్య అల్పాహార పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వాసవి క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు తాడూరి సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## పాల ధార గద్దర్ యాదిలో పాట అనే పాటల సంకలనంలో జనగామ శంకర్ పాట






**సామాన్యుడి అస్త్రం జనగామ :** పాల ధార గద్దర్ యాదిలో పాట అనే పాటల సంకలనంలో జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి, కవి, గాయకులు, రచయిత జనగామ శంకర్ రాసిన పాట ముద్రించిబడింది గద్దర్ ఫౌండేషన్ ఫౌండర్ జివి కిరణ్ కుమార్ సారథ్యంలో ఈ సంకలనం రూపుదిద్దుకుంది. దీన జన బంధువు ఏమాయె.. అనే పాటను జనగామ శంకర్ రాశారు. ప్రముఖ కవుల సరసన పాటకు చోటు దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నానని జనగామ శంకర్ అన్నారు. నా ఎదుగుదలకు ప్రోత్సాహాన్ని అందించిన నా కన్న తల్లిదండ్రులు జనగామ పెంటమ్మ చంద్రయ్య, గురువులకు ఆత్మీయ మిత్రులకు , ప్రోత్సాహం అందిస్తున్న ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు.

## చదువే పేదరికాన్ని నిర్మూలిస్తుంది విజయకుమార్



**సామాన్యుడి అస్త్రం గాజ్వేల్ :** చదువు ఒక్కటే పేదరిక నిర్మూలనకు మార్గం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు ప్రతి ఒక్కరు చదువుకొని పేదరికాన్ని నిర్మూలించాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్ సెల్ సీఅధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. కొండపాక మండలకేంద్రంలో జాలిగామ హారిక కనకరాజు లో సీటు సాధించినందుకు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం జిల్లా కార్యదర్శి భాను చందు మరియు హారిక కుటుంబ సభ్యులు రామకృష్ణ, రాజు, పర్శరాములు, కనకరాజు, మహిపాల్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం :





తాడేపల్లి హనుమత్ ప్రసాద్

ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం


ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. బాపునగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో సీసీ రోడ్ల పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న సమస్యలను వాసుల నుండి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం బాపునగర్‌లో పూర్తయిన కొత్త సీసీ రోడ్డును కార్పొరేటర్ ప్రారంభించారు. దసరా నవరాత్రులు సమీపిస్తున్నందున, దుర్గాదేవి ఆలయం వద్ద మిగిలి ఉన్న డ్రైనేజీ పనులను అత్యవసరంగా పూర్తి చేసి, వెంటనే సీసీ రోడ్డు పనులు కూడా ముగించాలని అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. సీసీ రోడ్లు వేస్తున్నప్పుడు నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ క్యూరింగ్ సరిగ్గా చేయాలని కాంట్రాక్టర్లకు స్పష్టంగా సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ "కాలనీలు, బస్తీలలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నాం. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదు. అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధమ కర్తవ్యం" అని అన్నారు. ఇస్లామిక్ సెంటర్ సమావేశం విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం తరువాత బాపునగర్‌లోని ఇస్లామిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. అక్కడ ఇస్లామిక్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ముందుకు రావాలని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్థానికుల ఉత్సాహభరిత పాల్గొనడం ఈ కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్, సతీష్, రమేష్, అక్షయ్, ఖలీం, షైక్ రబ్బానీ, షైక్ ముహమ్మద్, నదీమ్‌తో పాటు ఫార్మర్ ప్రెసిడెంట్ జెఐహెచ్ మొహమ్మద్ ఖాలీద్ ముబాషీర్ జఫర్, జెఐహెచ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాయాముద్దీన్, అబ్దుల్ గఫ్ఫర్, బషీర్ మరియు స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం

**ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం**

**ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం**



**శేరిలింగంపల్లి :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు.శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగామలో పట్టణంలోని గిర్నిగడ్డలో 8 వ వార్డులో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతంలోని 8 వ వార్డులో నిర్వహించిన ఎంగిలి పూల బతుకమ్మ (చిన్న బతుకమ్మ) పండుగను తిరొక్క పూలతో పువ్వుల పండుగను పూజిస్తూ తెలంగాణ సంప్రదాయన్నీ భవిష్యత్తు తరాలకు తెలిసెల వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ తొమ్మిది రోజుల పాటుఅత్యంత పవిత్రంగా జరుపుకొనే,భక్తి శ్రద్ధలతో సాగే ఈ పూల వేడుకను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని భవిష్యత్తు తరాలకు తెలియజేయడం జరిగింది ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలలో కాలనీవాసులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

## జనగామ పట్టణంలోని బతుకమ్మ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలోని ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మలను తీరొక్క పూలతో అంగరంగ వైభవంగా అలంకరించిన బతుకమ్మలతో చిన్నారులు

## మియాపూర్ కనకదుర్గ, కాళిమాత ఆలయంపై కోర్టు కీలక ఆదేశాలు



**సామాన్యుడి అస్త్రం, మియాపూర్:** మియాపూర్ డివిజన్ పరిధిలోని బస్‌బాడీ వద్ద గల కనకదుర్గ కాళిమాత ఆలయ విషయంలో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సందీప్ మహారాజ్, అతని అనుచరులు బండారి వినయ్, గుండె దయానంద్, కె.సంతోష్, కె.అర్చన లపై ఇంజక్షన్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. అమావాస్య రోజున శాస్త్రవిరుద్ధంగా పూజలు నిర్వహించడమే కాకుండా, హుండీ నుండి రూ.1,30,800 వాడుకున్నారని ఆరోపిస్తూ ఆలయ అధ్యక్షుడు రాచమళ్ళ కృష్ణ పటేల్ గౌడ్ ఈ నెల 3వ తేదీన 1537/2025 ద్వారా కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు, సందీప్ మహారాజ్ మరియు అతని అనుచరులు ఆలయంలో ఎలాంటి పూజలు చేయరాదని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై సందీప్ మహారాజ్ 1712/2025 ద్వారా కోర్టును మరోసారి ఆశ్రయించినా, ఆయన వేసిన కేసు కొట్టివేయబడింది. దీంతో సెప్టెంబర్ 19న కోర్టు ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం, వీరిపై ఇంజక్షన్ యథావిధిగా కొనసాగుతుందని, ఆలయంలో పూజలు చేయరాదని స్పష్టం చేసింది. ఈ విషయం గురించి ఆలయ అధ్యక్షులు రాచమళ్ళ కృష్ణ పటేల్ గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులు మీడియాకు తెలిపారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను,పలు సమస్యలపై పాదయాత్ర చేసి పరిశీలించిన కార్పొరేటర్.అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు.సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్,సతీష్, రమేష్,అక్షయ్,ఖలీం, షైక్ రబ్బానీ,షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్-వన్ ట్యాక్స్

**న్యూఢిల్లీ:** "నాగరిక్ దేవోభవ..నినాదంతో ముందుకెళ్తున్నాం. రోజువారీ జీవితంలో మనం అనేక విదేశీ వస్తువులు వాడుతున్నాం. వీటి వాడకం తగ్గించాలి. భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలి. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. దేవీ నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవుతోందని పేర్కొన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమన్నారు.

నేటి నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులు అమల్లోకి రానున్న విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజల ఆదాయం మిగులుతుందన్నారు ప్రధాని మోదీ. జీఎస్టీ 2.0పై ఆదివారం ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఆదాయం మిగులుతుంది. జీఎస్టీ సంస్కరణలతో దేశంలో అందరికి మేలు జరుగుతోంది. జీఎస్టీ సంస్కరణలో భారత వృద్ధి రేటు మరింత పెరుగుతోంది. 2017లో జీఎస్టీ అద్యాయం మొదలైంది. అంతకుముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం



పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**డబుల్ బొనాంజా..**

"పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ ఉంటుంది. ఇది వారికి డబుల్ బొనాంజా. ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి వచ్చాయి. రేపటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఆరోగ్య బీమా, ఔషధాల ధరలు తగ్గుతాయి. హొటల్స్ సేవలపై పన్నులు తగ్గించాం. జీఎస్టీతో వన్ నేషన్-వన్ ట్యాక్స్ స్వప్నం సాకారమైంది" అని ప్రధాని తన ప్రసంగంలో వివరించారు.

అంతకుముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లాలన్నా పన్నులు కట్టాల్సి వచ్చేది. గతంలో బెంగళూరులో వస్తువులు హైదరాబాద్‌కు వచ్చి అమ్ముకోవాలంటే ఎంతో కష్టంగా ఉండేది. గతంలో టోల్,ట్యాక్స్‌లతో కంపెనీలు ఇబ్బంది పడేవి. ఆ ప్రభావం వినియోగదారులపై పడేది. 2024లో గెలిచిన తర్వాత జీఎస్టీలపై ప్రాధాన్యం ఇచ్చాం. జీఎస్టీ సంస్కరణలతో అన్నీ వర్గాలతో మాట్లాడాం. వన్ నేషన్ - వన్ ట్యాక్స్ కలలను సాకారం చేశాం. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. ఈ చర్యలతో మధ్య తరగతి జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది. అన్నీ రంగాల్లో సంస్కరణలు వస్తుంటాయి. కొత్త జీఎస్టీతో వస్తువుల ధరలు మరింత తగ్గుతాయి. కొన్నింటిపై పూర్తి మినహాయింపు ఉంటుంది. కొత్తజీఎస్టీతో పేద మధ్య తరగతి ప్రజలకు డబుల్ బోనంజా. నాగరిక దేవోభవన అనే నినాదంలో ముందుకు వెళ్తున్నాం. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నాం. టీవీ,ఫ్రిజ్,ఇంటి నిర్మాణంపై ఖర్చు తగ్గుతుంది'అని తెలిపారు. మరోవైపు జీఎస్టీ సంస్కరణల వల్ల సంక్లిష్టమైన పన్నుల నుంచి వినియోగదారులు విముక్తి పొందారని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతిరోజూ అవసరమైన వస్తువులు పన్ను రహితంగా లేదా 5 శాతం లేదా 18 శాతం జీఎస్టీ కింద ఉంటాయని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు డబుల్ బొనాంజాగా అభివర్ణించారు. ఎంఎస్‌ఎంఈలతోపాటు రాష్ట్రాలకు మేలు జరుగుతుందని చెప్పారు. 'స్వదేశీ శ్రేయస్సును పెంచుతుంది. భారత్‌లో తయారు చేసిన ఉత్పత్తులను మనం కొనుగోలు చేయాలి. ప్రతి ఇల్లు, షాపు స్వదేశీని సూచించాలి. ఇది జరిగినప్పుడు భారతదేశం అభివృద్ధి చెందుతుంది' అని మోదీ అన్నారు.

# మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు

**న్యూఢిల్లీ:** అమెరికా హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు రుసుము భారీ పెంచిన నేపథ్యంలో ఒకవైపు ఆందోళన నెలకొంది. యూఎస్ వెళ్లాలనుకునే భారతీయుల ఆశలకు దాదాపు గండిపడింది. సుమారు లక్ష అమెరికన్ డాలర్ల(రూ. 83 లక్షలు) రుసుము చెల్లిస్తే కానీ కొత్తగా హెచ్ 1 బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారిక అవకాశం ఉండదు. అంటే తమ దేశానికి రావొద్దని పరోక్షంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చేశారు. తమ దేశ సంపదను భారతీయులు కొల్లగొట్టేస్తున్నారనే భయం ట్రంప్‌లో మొదలైనట్లుంది. భారతీయుల్లో టాలెంట్‌కు కొదవ లేకపోవడంతో అమెరికాలోని అవకాశాలను ఇట్టే అందిపుచ్చుకుంటున్నారు. ఈ తరుణంలో హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుము పెంపుతో దీనిని అడ్డుకోవాలనే ప్రయత్నంలో భాగంగా ట్రంప్ తన అసూయను బయటపెట్టేసుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును పెంచేశారు. దీనిపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ' మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది' అంటూ చమత్కరించారు. ఇదే విషయంపై ఓ జాతీయ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గోయల్ మాట్లాడారు. రేపు(సోమవారం, సెప్టెంబర్ 22వ తేదీ) వాణిజ్య చర్చల్లో భాగంగా అమెరికా పర్యటనకు బయల్దేరి



వెళ్లనున్నారు గోయల్. అయితే ముందుగానే అమెరికా విధించిన హెచ్ 1 బీ వీసా రుసుముకు సంబంధించి ఎదురైన ప్రశ్నకు గోయల్ స్పందించారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. టాలెంట్ పరంగా చూస్తే మనవాళ్లు మేటి అని, దాన్ని చూసే అమెరికా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును అమాంతం పెంచేసిందంటూ నవ్వుతూ సెటైర్లు వేశారు. 'మన ప్రతిభను చూసి వాళ్ళు కూడా కొంచెం భయపడుతున్నారు. దానికి కూడా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని చమత్కరించారు. పలు దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ఎదురుచూస్తున్నాయని, భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచకోవడానికి చాలా దేశాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. కాగా, నేటి(ఆదివారం, సెప్టెంబర్ 21వ తేదీ) నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తించనుంది. ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇదిలా ఉంచితే, పీయూష్ గోయల్ భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 22న అమెరికాకు పయనం కానున్నారు. సెప్టెంబర్ 16న ఢిల్లీలో అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ బృందం.. భారత ప్రతినిధి రాజేష్ అగర్వాల్ తో జరిపిన ఏడు గంటల సుదీర్ఘ సమావేశం తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా విధించిన సుంకాలను తగ్గించడం ఈ చర్చల్లో ఒక కీలక అంశం కానుంది.

# కొత్త వారికే వీసా వార్షిక రుసుము

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1 బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఆ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో వైట్‌హౌస్ కీలక ప్రకటన చేసింది. నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆ మార్గ దర్శకాల ప్రకారం.. హెచ్ 1 బీ వీసా పొందిన ఈ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చింది.

**మినహాయింపులు:**

అమెరికా పౌరుల జీవిత భాగస్వాములు, పిల్లలు
అమెరికాలో స్థిర నివాసం ఉన్న వ్యక్తులు




వ్యవసాయం, మాంసం ప్రాసెసింగ్, ప్యాకింగ్ హౌసులు, రవాణా వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు మినహాయింపు ఆరోగ్య సంరక్షణ రంగంలోకి వచ్చే ముఖ్యమైన విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు మినహాయింపు ఉంటుంది.

ఈ నిబంధనలు అమెరికాకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న కొత్త వీసా దారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే దాఖలైన కానీ ఇంకా వీసా పొందని ధరఖాస్తు దారులకు మాత్రమే వర్తిస్తుంది.

**ఏమిటీ హెచ్-1బీ వీసా?**

విదేశీ నిపుణులను అమెరికాలోని కంపెనీలు ఉద్యోగాల్లో నియమించుకోవడానికి వీలుగా 1990వ దశకంలో అమెరికా ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ చట్టం ద్వారా హెచ్%-%1బీ వీసాలను ప్రవేశపెట్టింది. ఈ వీసాలతో లక్షలాది మంది విదేశీయులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించారు. ఇక్కడే స్థిరపడ్డారు. క్రమంగా పౌరసత్వం కూడా పొందారు. హెచ్%-%1బీ వీసా దరఖాస్తు ఫీజు ప్రస్తుతం 2 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్ల (రూ.1.76 లక్షలు%-% రూ.4.40 లక్షలు) దాకా ఉంది. తొలుత మూడేళ్ల కాలానికి హెచ్%-%1బీ వీసా జారీ చేస్తారు. అవసరాన్ని బట్టి మరో మూడేళ్లు పొడిగిస్తారు. ఈ వీసాలతో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది భారత నిపుణులే. ఆ తర్వాత చైనా నిపుణులు ఉంటున్నారు. భారత్‌లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థుల కల హెచ్-1బీ వీసా అంటే అతిశయోక్తి కాదు. దీని గురించి తెలియనివాళ్లు దాదాపు ఉండరు. సాధారణంగా హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజుతోపాటు ఇతర రుసుములను కంపెనీలే భరిస్తాయి. ఇకపై దీనికోసం ఏటా ఒక్కో విదేశీ ఉద్యోగిపై రూ.88 లక్షలకుపైగా చెల్లించాల్సి రావడం అమెరికా సంస్థలకు పెనుభారమే. అది పరోక్షంగా విదేశీ ఉద్యోగులకు.. ముఖ్యంగా భారతీయులకు నష్టం చేకూర్చనుంది. కంపెనీల అవసరాలు తీర్చేలా అత్యధిక ప్రతిభాపాటవాలు ఉంటే తప్ప హెచ్%-%1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం పొందడం దుర్లభమేనని అంటున్నారు.

# ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్ హ్యాక్..
# పాక్, టర్కీ జెండాలు పోస్ట్ చేసిన హ్యాకర్లు

**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు చెందిన సోషల్ మీడియా 'ఎక్స్' ఎకౌంట్ ఆదివారం హ్యాక్ అయ్యింది. హ్యాకర్లు అందులో పాకిస్థాన్, టర్కీ జండాల ఫొటోలను పోస్ట్ చేశారు. దీనిని గుర్తించిన ఏక్‌నాథ్ షిండే సోషల్ మీడియా పర్యవేక్షణ అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసియా కప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య రెండో మ్యాచ్ ఆదివారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ఎక్స్ ఖాతా హ్యాక్ అయ్యింది. ఇస్లామిక్ దేశాలైన పాకిస్థాన్, టర్కీ జండాల ఫొటోలను హ్యాకర్లు అందులో పోస్ట్ చేశారు. కాగా, ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్‌ను పర్యవేక్షించే అధికారి దీనిని గమనించారు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించారు. ఈ నేపథ్యంలో సుమారు 45 నిమిషాల తర్వాత హ్యాక్ అయిన ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఖాతాను పునరుద్ధరించినట్లు ఆ అధికారి వెల్లడించారు.



## సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు..



సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి. శనివారం సాయంత్రం జమ్మూకశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో నౌగామ్ సెక్టార్ దగ్గర భారత్ - పాకిస్థాన్ బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. శనివారం సాయంత్రం ఎల్‌వోసీ వెంబడి పాకిస్థాన్ బలగాలు భారత స్థావరాలపై నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఆ కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. దాదాపు ఒక గంటపాటు కొనసాగిన కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పాయి. అయితే ఆ ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం




**చెన్నై:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా, నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె వాంగ్మూలాల ఆధారంగా టీ కెన్నిస్టన్ ఫెర్నాండో, కే బాస్కరన్ సహా మరో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.
మరోవైపు ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ)కు అప్పగించారు. డెన్మార్క్‌లో స్థిరపడిన శ్రీలంక తమిళుడు, మాజీ ఎల్టీటీఈ కార్యకర్త ఉమాకాంతన్‌తో శ్రీలంక మహిళకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఉమాకాంతన్ సూచనల మేరకు పనిచేస్తున్న ఫ్రాన్సిస్కా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లోని నిష్క్రియాత్మక ఖాతా నుంచి రూ.42 కోట్లకు పైగా మళ్లించేందుకు ప్రయత్నించినట్లు ఎన్‌ఐఏ ఆరోపించింది. ఈ కుట్రలో భాగంగా సహచరులకు విదేశీ చెల్లింపులు ఆమె జరిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, 2021 అక్టోబర్‌లో అరెస్ట్ అయినప్పటి నుంచి పుఝల్ సెంట్రల్ జైలులో మేరీ ఫ్రాన్సిస్కా ఉన్నది. ఎల్టీటీఈ పునరుద్ధరణ కోసం మనీలాండరింగ్‌కు ఆమె పాల్పడినట్లు ఈడీ ఆరోపించింది. దీంతో జైలు ఆవరణలో రెండు రోజుల పాటు ఆమెను ప్రశ్నించేందుకు కోర్టు అనుమతిని ఈడీ కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు 'విచిత్రమైన కేసు'గా అభివర్ణించింది. ఫ్రాన్సిస్కా విచారణ కోసం ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర అవసరమైన పరికరాలను ఈడీ అధికారులు జైలులోకి తీసుకెళ్లడానికి కోర్టు అనుమతించింది.

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు..



**కొచ్చి :** కేరళలోని కొచ్చి వాటర్ మెట్రో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లిందని సంబంధిత అధికారులు ఆదివారం తెలిపారు. ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు. శనివారం మధ్యాహ్నం ఫోర్ట్ కొచ్చికి ప్రయాణించేందుకు హైకోర్టు టెర్మినల్‌లో నైనా టిక్కెట్ కొనుగోలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కొచ్చి మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ లోక్‌నాథ్ బెహెరా నైనాకు ఒక బహుమతినిచ్చారు. పరిమిత సంఖ్యలో, రూట్లలో నడుస్తున్నప్పటికీ, వాటర్ మెట్రో సౌకర్యవంతమైన , అధిక నాణ్యత ప్రయాణ అనుభవాన్ని అందించడం కారణంగా ఈ విజయం సాధ్యమైందని బెహెరా పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఏప్రిల్ 2023, ఏప్రిల్ 25న ప్రారంభించిన కొచ్చి వాటర్ మెట్రో స్థానికులతో పాటు పర్యాటకులలో ప్రజాదరణ పొందింది. అధికారిక ప్రకటన ప్రకారం ఈ ప్రాజెక్ట్‌తో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రపంచ బ్యాంకు తన సంసిద్ధతను వ్యక్తం చేసిందని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. కొచ్చి వాటర్ మెట్రో తన పనితీరు కారణంగా పలు అవార్డులను కూడా అందుకుంది. ప్రస్తుతానికి కొచ్చి వాటర్ మెట్రోలో హైకోర్టు, ఫోర్ట్ కొచ్చి, వైపీన్, బోల్గట్టి, ములవుకాడ్ సౌత్ చిత్తూరు, చేరనల్లూర్, ఎలంకుళం, వైట్టిల, కక్కనాడ్ సహా 10 టెర్మినల్స్‌లో 20 బోట్లు పనిచేస్తున్నాయి. ప్రతిరోజూ ఉదయం 7.30 నుండి రాత్రి 9 గంటల వరకు కొచ్చి వాటర్ మెట్రో సర్వీసులు నడుస్తున్నాయి. రోజుకు 125 ట్రిప్పులు తిప్పుతున్నారు. కొచ్చి వాటర్ మెట్రో ప్రారంభించిన 107 రోజుల్లోనే మొదటి 10 లక్షల మంది ప్రయాణికులు నమోదయ్యారు. ఆ తర్వాత 95 రోజుల్లో 20 లక్షలు, 185 రోజుల్లో 30 లక్షలు, 160 రోజుల్లో 40 లక్షల మంది నమోదయ్యాయి. తదుపరి 161 రోజుల్లో 50 లక్షల మంది ప్రయాణికుల రికార్డును చేరుకుందని సంబంధిత అధికారి తెలిపారు.

# అంబరాన్నంటేలా బతుకమ్మ సంబురాలు

-మొదటిపేజీ తరువాయి

వేడుకలో ఆడిపాడారు. కూకట్‌పల్లిలో మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలు చేసుకున్నారు. అందంగా పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడిగా గడిపారు.

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు హనుమకొండ వేదికైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున పదిరోజులు ఘనంగా వేడుకలు జరుపుతుండగా తొలిరోజు ఏకశిలానగరంలోని చారిత్రక వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఉత్సవాలకు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ కావ్య సహా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. బతుకమ్మ ఆటపాటలతో వేయిస్తంభాల ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రులు

మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పూలపండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో సంతోషాలు విరబూయాలని ఆకాంక్షించారు. ప్రజాప్రభుత్వం పదిరోజులపాటు వివిధ చారిత్రక, పర్యాటక ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తోందని వివరించారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మహిళలంతా




ఆర్థికప్రగతి సాధించాలని గౌరమ్మను వేడుకుంటున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాలని పర్యాటశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. సంస్కృతి, శాస్త్రీయత, ఆరోగ్యం, ఆనందం కలబోతగా బతుకమ్మను మహిళలు సంప్రదాయ పద్ధతిలో జరుపుకుంటారని సీతక్క, కొండా సురేఖ అన్నారు. ఇక్కడి వేడుకలకు త్రినగరి నుంచే కాక పలు జిల్లాల నుంచి అతివలు అశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. అందరి సహకారంతో తొలిరోజు వేడుకలు విజయవంతమయ్యాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేవి : మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాల్ని చాటి చెప్పేవి పండుగలు, పర్వదినాలు. వాటిలోనూ ఒక్కో పండుగది ఒక్కో విశిష్టత అని చెప్పవచ్చు. అందులో రాష్ట్రానికే ప్రత్యేకమైన పండగ బతుకమ్మ. బతుకునే తల్లిగా భావించే సంస్కృతికి నిలువుటద్దంలా నిలుస్తుందీ వేడుక. ప్రకృతి నుంచి వచ్చే పూలను దేవతగా కొలిచేటువంటి అపురూప వేడుక బతుకమ్మ. ఇందులో భాగంగా తీరొక్కపూలను బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒక్కచోట చేరి జీవితపాఠాలను పాటలుగా ఎంతో భక్తితో ఆలపిస్తారు. ఆశ్వీయుజ మాసం అమావాస్య రోజున బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఆ రోజును పెత్తరామాస, పెద్దల అమావాస్య, మహాలయ అమావాస్య అని కూడా పిలుస్తారు. బంధుమిత్రులను కలుసుకోవడమే కాకుండా, కష్టసుఖాలూ పంచుకునే వేదిక బతుకమ్మ. ఎక్కడెక్కడో దేశవిదేశాల్లో ఉన్న ఆడపడుచులు బతుకమ్మ పండుగ సందర్భంగా పుట్టింటికి చేరుకుంటారు. అందుకే ఈ రోజుల్లో ఎక్కడ చూసినా తెలంగాణ ఆడబిడ్డలందరి ముఖాల్లో నూతన కాంతులు కనిపిస్తాయి.

# సిటీలో కేబుల్ కష్టాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు





తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి. ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా, అధికారులు కేబుల్ నిర్వాహకులు, సర్వీస్ ప్రొవైడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేలాడే తీగల సమస్యను పరిష్కరించడానికి కేబుల్స్‌ను సరిగ్గా నిర్వహించేలా నిబంధనలు అమలు చేయాలి, కానీ సేవలను నిలిపివేయడం సరైన పరిష్కారం కాదు. సమస్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా, ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చు. అలాగే, ఇంటర్నెట్ మరియు కేబుల్ సేవలను పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

# భారీ వర్షం



-మొదటిపేజీ తరువాయి

వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి.

ఎస్సార్ నగర్, అమీర్‌పేట్, బోరబండ, ఖైరతాబాద్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, మల్లంపేట్, బహుదూర్‌పల్లి, సూరారం, జీడిమెట్ల, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, బాలానగర్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, జేఎన్టీయూ, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, ఆల్విన్ తదితర కాలనీ ప్రాంతాల్లో భారీగా కురుస్తోంది.

మేడ్చల్ జిల్లాలో వర్షం

దిల్‌సుఖ్‌నగర్, సైదాబాద్, చంపాపేట, రామంతాపూర్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, బేగంపేట్, ప్యాట్నీ, పారడైస్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మేడ్చల్ జిల్లాలోని మల్కాజిగిరి, కాప్రా, ఏఎస్‌రావునగర్, కుషాయిగూడ, చర్లపల్లి, జవహర్‌నగర్, నాగారంలో వర్షం దమ్మాయిగూడ, రాంపల్లి, కీసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

అల్పపీడనం ఏర్పడే అవకాశం : రానున్న 3 రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. ఈనెల 25 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆ అల్పపీడనం దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని చెప్పారు. ఈనెల 27 నాటికి అదే ప్రాంతంలో వాయుగుండం సముద్ర తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు.

బతుకమ్మకు ఆటంకం : రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తుక్కుగూడ, మహేశ్వరం, శ్రీనగర్, ఆర్సీఐ కాలనీ సర్దార్‌నగర్, ఇమంగుడలో జోరు వాన పడింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల వర్షం కురిసింది. నల్గొండ, నార్కట్‌పల్లి, చిట్యాల, చౌటుప్పల్, తిరుమలగిరి, మోత్కూర్‌లో వర్షం కురుసింది. నల్గొండలో బతుకమ్మ వేడుకలకు వర్షం ఆటంకం కలిగించింది.

## టిఎస్ స్టిక్కర్ల స్థానంలో టీజీ స్టిక్కర్లు





-మొదటిపేజీ తరువాయి

స్టేట్ పోలీస్ స్టిక్కర్లను తొలగించి, కొత్తగా 'తెలంగాణ పోలీస్' స్టిక్కర్లను అమర్చాలని, అన్ని పెట్రోల్ వాహనాలు మరియు పోలీస్ స్టేషన్ వాహనాలను కొత్త రూపంలోకి తీసుకురావాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. దీనికి సంబంధించి సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ అధికారులు మొత్తం 188 ప్రభుత్వ వాహనాలపై పాత టిఎస్ స్టిక్కర్లను తొలగించి, వాటి స్థానంలో కొత్త టిజీ స్టిక్కర్లను అమర్చే ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసుల వద్ద ఉన్న అన్ని వాహనాలకు సుమారు రూ.1.6 కోట్ల వ్యయంతో ఈ ప్రక్రియ పూర్తిచేయబడింది. ఇందులో ప్రతి వాహనంపై స్టిక్కర్లను తొలగించడం, వాటి స్థానంలో తెలంగాణ పోలీస్ స్టిక్కర్లను అమర్చడం, మెషిన్ పాలిషింగ్ చేయడం, అవసరమైతే బంపర్లు, డోర్లు, ప్యానెళ్లపై డెంటింగ్ మరియు పెయింటింగ్ చేయడం వంటి పనులు చేశారు. ఈ విధంగా వాహనాలను సరైన స్థితిలో ఉంచారు అని అధికారులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు స్టిక్రరింగ్ ప్రక్రియ పూర్తయిన 134 పెట్రోలింగ్ వాహనాలను సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ అధికారులు పునఃప్రారంభించారు. దీని వలన నగరంలోని శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనతో పాటు పోలీసుల పటిష్ఠత కొనసాగించడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలోని ఇతర వాహనాలు ట్రాఫిక్ ఏసీపీ, ఇన్స్పెక్టర్, పైలట్ వాహనాలు, అలాగే ఇంటర్‌సెప్టర్ వాహనాలు కూడా రాబోయే కొన్ని రోజుల్లో స్టిక్కరింగ్ ప్రక్రియ పూర్తిచేసి, అవి కూడా పూర్తి స్థాయిలో సక్రమ స్థితిలోకి మారుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వాహనాల డ్రైవర్లకు వాటిని శుభ్రంగా, సక్రమ స్థితిలో ఉంచే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన అధికారులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగులకు దసరా అడ్వాన్స్


-మొదటిపేజీ తరువాయి



దసరా పండుగను ఘనంగా జరుపుకోవడానికి పండుగ అడ్వాన్స్ ముందే ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు నిన్న ఉత్తర్వులు కూడా జారీ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తాత్కాలిక ఉద్యోగులకు కూడా పండుగ అడ్వాన్స్ చెల్లించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించడంతో తాత్కాలిక ఉద్యోగులు సైతం అడ్వాన్సుగా డబ్బులు పొందనున్నారు. రెగ్యులర్, తాత్కాలిక ఉద్యోగులకు అడ్వాన్స్ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అర్హులైన రెగ్యులర్ ఉద్యోగులకు 25వేల రూపాయలు చొప్పున దసరా అడ్వాన్స్ ను అందించనున్నారు. అదేవిధంగా తాత్కాలిక ఉద్యోగులకు, కార్మికులకు 12,500 చొప్పున అడ్వాన్స్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ డబ్బులు వారికి ఈనెల 23వ తేదీన ఖాతాలలో జమ చేస్తామని యాజమాన్యం ప్రకటన చేసింది. 2024 25 ఆర్థిక సంవత్సరం సింగరేణి లాభాలు ఇదిలా ఉంటే 2024 25 ఆర్థిక సంవత్సరం పూర్తి దాదాపు ఐదున్నర నెలలు కావస్తుంది. ఇంతవరకు సింగరేణి యాజమాన్యం లాభాలను ప్రకటించలేదు. సింగరేణి యాజమాన్యం లాభాలను వెల్లడించిన కొద్ది రోజుల వ్యవధిలో అందులోనుండి కార్మికులకు చెల్లించాల్సిన వాటాను సీఎం నిర్ణయించడం ఎన్నో ఏళ్ల నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆయనతో దీనిపై మాట్లాడారు. సింగరేణి లాభాల వాటాపై సీఎం సానుకూల స్పందన సింగరేణి సంస్థకు సంబంధించిన కీలక అంశాల పైన చర్చలు జరిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి గుర్తింపు సంఘం యూనియన్ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు సింగరేణి లాభాల వాటాను 35 శాతానికి పెంచాలని ఆయన ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించారు.

## సీఎం రేవంత్ బరితెగించి మాట్లాడుతున్నారు..

-మొదటిపేజీ తరువాయి





మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చనిపోవడానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు.

**ప్రభుత్వం విఫలమైంది..**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారని తెలిపారు. నగరంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. గుంతలు పూడ్చే తెలివి లేదుగాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముందు సిటీలో నాలాలు, రోడ్లు బాగు చేయాలంటూ హితవు పలికారు. ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

**ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..?**

కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట.. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారినట్లు ట్విట్టర్‌లో పెట్టుకున్నారని గుర్తు చేశారు. పది మందిని పార్టీలో చేర్చుకున్నామని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని కండువా కప్పుకున్నంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని సీఎం సిగ్గు లేకుండా చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ వచ్చిందని, పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడాలని హరీష్ రావు కోరారు. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని ఆరోపించారు. మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ ఇది రేవంత్ పాలన అని ఎద్దేవా చేశారు. పండగ పూటైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చూడాలని కోరారు. వరదల్లో మునిగిపోయిన పంట పొలాలకు పరిహారం అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.




## ఓటీటీలోకి ఫహాద్ ఫాజిల్ కొత్త మూవీ..

మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'ఓడుం కుతిర చాదుం కుతిర' ఈ సినిమాలో కొత్త లోకతో సూపర్ హిట్ అందుకున్న ల్యాణి ప్రియదర్శన్ రేవతి పిళ్లై కథానాయికలుగా నటించారు. ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 26 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది.



# మరోసారి రిస్క్ చేస్తున్న రాజశేఖర్..

## వర్కౌట్ అయ్యేనా?

హీరో రాజశేఖర్ వెండితెరపై కనిపించి చాలా రోజులైంది. ఆయన హీరోగా నటించిన చివరి చిత్రం 'శేఖర్'. 2022లో ఈ మూవీ రిలీజైంది. ఆ తర్వాత ఆయన హీరోగా నటించిన చిత్రాలేవి ప్రేక్షకుల ముందుకు రాలేదు కానీ నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'(2023)లో క్యామియో రోల్ ప్లే చేసి ఆకట్టుకున్నాడు. చాలా కాలం తర్వాత రాజశేఖర్ మళ్లీ ఓ సినిమా చేయబోతున్నాడట. అది కూడా రీమేక్. తమిళ్‌లో పెద్ద హిట్ అయిన 'లబ్బర్ పందు' సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట రాజశేఖర్. హరీష్ కళ్యాణ్– దినేష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'లబ్బర్ పందు' సినిమాను తమిళరాసన్ పంచముత్తు దర్శకత్వం వహించారు. గల్లీ క్రికెట్ బ్యాక్?డ్రాప్?తో వచ్చిన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట. ఒరిజినల్‌లో దినేష్ చేసిన పాత్రను తెలుగులో రాజశేఖర్ చేస్తున్నారట. విశ్వదేవ్ రాచకొండ మాతృకలో అర్జున్ కళ్యాణ్ చేసిన పాత్రను చేస్తున్నాడట. రాజశేఖర్ తనయురాలే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుందట. ఓటీటీ వాడకం పెరిగిన తర్వాత రీమేక్ చిత్రాలేవి వర్కౌట్ కావడం లేదు. ఒక భాషలో హిట్టయిన సినిమాను..ఓటీటీలో అన్ని ప్రాంతాల వారు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో రాజశేఖర్ రిస్క్ చేసి రీమేక్ చేస్తున్నాడు. ఒకప్పుడు ఆయన రీమేక్ చేసిన చిత్రాలన్నీ సూపర్ హిట్‌గా నిలిచాయి. కానీ ఇప్పుడు పరిస్థితుల మారాయి. ఆయన రీమేక్ చేసిన గడ్డం గ్యాంగ్, శేఖర్ చిత్రాలు సైతం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. అయినా కూడా రాజశేఖర్ మళ్లీ రీమేక్‌నే నమ్ముకున్నాడు. మరి ఆయన రిస్క్ ఫలిస్తుందో లేదో చూడాలి.

## ఇండియన్ ఐకాన్‌కు దక్కిన గౌరవం.. మోహన్ లాల్‌కు ఎన్టీఆర్ విషెస్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. సినీ రంగంలో అందించే ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. నిజమైన ఇండియన్ సినిమా ఐకాన్‌కు దక్కిన గౌరవమని ట్వీట్ చేశారు. కాగా.. కేంద్ర ప్రభుత్వం 2023 ఏడాదికి గానూ సినీ పరిశ్రమలో అందించే అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన జనతా గ్యారేజ్ చిత్రంలో మోహన్ లాల్ కీలక పాత్రలో కనిపించారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. 2016లో వచ్చిన ఈ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించింది. కాగా.. మోహన్ లాల్ మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించారు.

## అట్లీకి బర్త్‌డే విషెస్ తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 21న అట్లీ పుట్టినరోజు కావడంతో బన్నీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు అట్లీ. ఈ సంవత్సరం నీకు గొప్పగా ఉండాలని కోరుకుంటున్నాను. నువ్వు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మీరు సృష్టిస్తున్న సినిమాటిక్ మాయాజాలాన్ని అందరూ అనుభవించే వరకు వేచి ఉండలేను అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. అట్లీ గతంలో 'రాజా రాణి', 'తెరి', 'మెర్సల్', 'బిగిల్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ప్రస్తుతం అట్లీ అల్లు అర్జున్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో దీపిక పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది.



## స్పోర్ట్స్

## పాక్‌తో పోరు.. ఆ ఇద్దరిపై వేటు!..

# భారత తుదిజట్టు ఇదే!

ఆసియా కప్ టీ20-2025 టోర్నమెంట్లో అసలైన పోటీ మొదలైంది. లీగ్ దశలో సత్తా చాటిన టీమిండియా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ సూపర్-4కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టైటిల్ వేటలో భాగంగా బంగ్లా- లంక మధ్య శనివారం జరిగిన మ్యాచ్‌లో.. బంగ్లాదేశ్ సంచలన విజయం సాధించింది.

**బంగ్లా సంచలన విజయంతో**

ఆఖరి వరకు పట్టువదలకుండా పోరాడి.. శ్రీలంకను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి.. ముందంజ వేసింది. ఇక ఆదివారం (సెప్టెంబరు 21) నాటి మ్యాచ్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. దుబాయ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో భారత తుదిజట్టులో కీలక మార్పు జరిగే అవకాశం ఉంది.

**బుమ్రా రీఎంట్రీ.. ఆ ఇద్దరిపై వేటు**

లీగ్ దశలో ఆఖరిగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్న ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడం లాంఛనమే. అదే విధంగా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా తిరిగి జట్టులోకి రానున్నాడు. ఈ క్రమంలో యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలపై వేటు పడే అవకాశాలు ఉన్నాయి.

**అక్షర్ దూరమైతే మాత్రం**

అయితే, ఒమన్‌తో మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గాయపడిన విషయం తెలిసిందే. క్యాచ్ అందుకునే క్రమంలో కిందపడిన అక్షర్ తల మైదానాన్ని బలంగా కొట్టుకోవడంతో.. అతడు గ్రౌండ్ వీడి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కూడా మళ్లీ ఫీల్డింగ్‌కు రాలేదు. ఈ నేపథ్యంలో పాక్‌తో మ్యాచ్‌కు అక్షర్ దూరమయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే అర్ష్‌దీప్ లేదంటే హర్షిత్‌లలో ఒకరు తమ స్థానాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో టీమిండియా తరఫున వంద వికెట్ల క్లబ్‌లో చేరిన అర్ష్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గుచూపుతుందా?.. లేదంటే హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ప్రియ శిష్యుడు హర్షిత్‌కు ఓటు వేస్తుందా? అన్నది చూడాల్సి ఉంది. ఈ స్వల్ప మార్పులు మినహా భారత్ పాత జట్టుతోనే పాక్‌తో బరిలో దిగే అవకాశం ఉంది.



**గ్రూప్-ఎ టాపర్‌గా టీమిండియా**

గ్రూప్-ఎలో భాగంగా యూఏఈ, పాకిస్తాన్, ఒమన్ జట్లపై హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమిండియా.. టాపర్‌గా సూపర్-4లో అడుగుపెట్టింది. ఇదే గ్రూపు నుంచి యూఏఈ, ఒమన్‌లపై విజయాలతో పాక్ కూడా సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు.. గ్రూప్-బిలో అఫ్గనిస్తాన్, హాంకాంగ్‌లను ఎలిమినేట్ చేసి.. శ్రీలంక, బంగ్లాదేశ్ క్వాలిఫై అయ్యాయి.

**భారత తుదిజట్టు అంచనా:**

అభిషేక్ శర్మ (ఓపెనర్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్-ఓపెనర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్-బ్యాటర్), తిలక్ వర్మ (బ్యాటర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్ బ్యాటర్), శివం దూబే (ఆల్‌రౌండర్), హార్దిక్ పాండ్యా (ఆల్‌రౌండర్), అక్షర్ పటేల్ (ఆల్‌రౌండర్)/అర్ష్‌దీప్ సింగ్ (పేసర్), వరుణ్ చక్రవర్తి (స్పిన్నర్), కుల్దీప్ యాదవ్(స్పిన్నర్), జస్‌ప్రీత్ బుమ్రా (పేసర్)

## ఇంగ్లండ్‌పై హిట్..
## ఆసియా కప్‌లో ఫ్లాఫ్.. గిల్ ఎందుకిలా..?



భారత టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. కెప్టెన్‌గా మొదటిదైన ఇంగ్లండ్ గడ్డపై సెంచరీల మోతతో అత్యధిక పరుగుల వీరుడిగా అవతరించిన గిల్.. ఆసియ దేశాల టోర్నీలో మాత్రం అలవోకగా వికెట్ ఇచ్చేస్తున్నాడు. అభిషేక్ శర్మకు జోడీగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న అతడు మూడు మ్యాచుల్లో కలిపి 35 రన్స్ చేశాడంతే. టెక్నిక్ పరంగా తిరుగులేని గిల్ పొట్టి ఫార్మాట్‌కు తగ్గట్టు దూకుడుగా ఆడబోయి వెనుదిరుగుతున్నాడు. అభిషేక్ తరహాలో దంచికొట్టబోయిన గిల్.. బౌలర్ల వ్యూహంలో చిక్కుకొని డగౌట్ చేరుతున్నాడు. దాంతో.. సూపర్-4 లో ఆదవారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనైనా ఈ డాషింగ్ బ్యాటర్ విలువైన ఇన్నింగ్స్ ఆడాలని కెప్టెన్ సూర్య, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యువకెరటం గిల్‌కు మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా అమూల్యమైన సలహా ఇచ్చాడు. 'ఆసియాకప్‌లో అంచనాలను అందుకుంటూ అభిషేక్ ఇరగదీస్తున్నాడు. అతడు 200 స్ట్రయిక్ రేటుతో ఆడుతూ జట్టుకు శుభారంభం ఇస్తున్నాడు. మెరుపు వేగంతో షాట్లు ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడిలో పడేస్తున్నాడు. కానీ, గిల్ మాత్రం అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాడు. ఎందుకుంటే.. అతడు అభిషేక్‌లా దూకుడుగా ఆడాలని చూస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో యూఏపై 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన వైస్ కెప్టెన్ .. పాక్‌పై స్వల్ప స్కోర్‌కే ఆయూబో ఓవర్లో ఔటయ్యాడు. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ఒమన్‌పై చెలరేగిపోతాడనుకుంటే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు గిల్. టీ20ల్లో సంజూ శాంసన్ బదులు ఓపెనర్ ఛాన్స్ కొట్టేసిన గిల్ అతడిలా ఆడే క్రమంలో విఫలమవుతున్నాడు. ఇదంతా దూకుడుగా ఆడాలనే తాపత్రయంతో వచ్చిన ఇబ్బంది. అలా కాకుండా గిల్ ఐపీఎల్‌లో ఎలాగైతే తనదైన స్టయిల్లో ఎక్కువ ఓవర్లు ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించేవాడో.. ఇకపై సూపర్ 4 మ్యాచుల్లోనూ అదే చేయాలి. అతడు కనీసం ఏడు నుంచి 10 ఓవర్లు నిలబడితే చాలు పరుగులు వాటంతటవే వస్తాయి. ఒకవేళ గాయంతో బాధపడుతున్న అక్షర్ పటేల్ పాక్‌పై ఆడకుంటే.. బ్యాటింగ్ బలం తగ్గుతుంది. అందుకే.. దాయాదిపై గిల్ ఎక్కువ ఓవర్లు ఆడాల్సి వస్తుంది' అని చోప్రా వెల్లడించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో ఇంగ్లండ్ పర్యటనకు సారథిగా ఎంపికైన గిల్.. తనలోని విధ్వంసక బ్యాటర్‌ను ప్రపంచానికి చూపించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో 75.40 సగటుతో నాలుగు సెంచరీలు బాదిన అతడు ఏకంగా 754 పరుగులు సాధించాడు. కానీ.. దుబాయ్‌లో టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో మాత్రం తేలిపోతున్నాడీ రన్ మెషీన్. దాంతో.. మిడిలార్డర్‌పై ఎక్కువ భారం పడుతోంది. అలాకాకుండా ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడినట్టు నిదానంగా మొదలెట్టి.. ఆఖర్లో సునామిలా చెలరేగాడంటే సూపర్ 4 దశలోనూ భారత జట్టుకు తిరుగులేనట్టే.

## రెండు స్వర్ణ పతకాలు..
## తొలి భారత అథ్లెట్‌గా వేల్‌కుమార్

ఇంటర్నెట్ డెస్క్: నార్వే వేదికగా జరిగిన ప్రపంచ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. ఆదివారం నిర్వహించిన 42 కి.మీ మెన్స్ మారథాన్‌లో స్వర్ణం గెలిచాడు. అంతకుముందు 1000 మీటర్ల స్ప్రింట్‌లోనూ స్వర్ణం, 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య నెగ్గాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా రికార్డు నమోదు చేశాడు. అలాగే మూడు పతకాలు సాధించిన ఏకైక భారత అథ్లెట్.

చాలా కష్టమైనా సరే..

1000 మీటర్ల స్ప్రింట్‌తో పోలిస్తే 42 కి.మీ మారథాన్ చాలా కష్టమైంది. అద్భుతమైన నైపుణ్యాలు ఉంటే కానీ ఇందులో విజయం సాధించలేరు. సుదీర్ఘంగా సాగే రేసును వ్యూహాత్మకంగా పూర్తి చేయాలి. వేల్‌కుమార్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాడు.



PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.